

స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కారంలో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి సిహెచ్.సుధీర్‌కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్ భరత్‌తో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందనలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షించాలని అన్నారు. పరిష్కారం కాకపోయినా, గడువులోగా ఇవ్వకపోయినా ఆ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

108 ఉద్యోగులపై ఒత్తిడి కత్తి

- వేధిస్తున్న సిబ్బంది కొరత
- రిఫరల్ కేసులే అత్యధికం
- లక్ష్యం చేరుకోకుంటే వేధింపులు



ఆందోళన చేస్తున్న 108 ఉద్యోగులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పని ఒత్తిడి, సెలవులు లేకపోవడంతో 108 సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదు. గట్టిగా నిలదీస్తే పైస్థాయిలో వేధింపులు తప్పడం లేదు.. ఇలా శారీరకంగా, మానసికంగా, ఆర్థికపరంగా సిబ్బంది సమస్యలతో సతమతమవుతున్నారు. తీరికలేని విధులతో 108 అంబులెన్స్ సిబ్బంది సతమతమవుతున్నారు. నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇవ్వాల్సి ఉంది. సిబ్బంది కొరతతో సెలవులు మంజూరు చేయడం లేదు. కనీసం ఆఫ్‌లు ఇవ్వడం లేదు. విరామం లేకుండా విధులు నిర్వహిస్తుండడంతో మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 8 నెల నుంచి వేతనాలు రెండు నెలలకోసారి ఇవ్వడంతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. కుటుంబ పోషణకు కష్టాలు పడుతున్నారు. ఇటువంటి సమస్యలకు పరిష్కారానికి నిరసనలు తెలుపుతున్నా ఫలితం లేకుండా పోతోంది. సిబ్బందిపై వేధింపులు అధికమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రశ్నిస్తే అదనపు విధులు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు.

జిల్లాలో 300 మంది ఉద్యోగులు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 68 వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల్లో దాదాపుగా 300 మంది వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఒక్కొక్క వాహనానికి 5 మంది చొప్పున కనీసం గా 340 మంది సిబ్బంది పని చేయాల్సి ఉంది. ఒక మండలంలో వాహనం అందుబాటులోకి లేనట్టయితే మరో మండల వాహనాన్ని పంపుతున్నారు. ప్రతి వాహనానికి నలు గురు సిబ్బంది ఉన్నారు. ఇద్దరు పైలట్‌లు, మరో ఇద్దరు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లు సేవలందిస్తున్నారు. పగటి వేళల్లో ఇద్దరు, రాత్రి వేళల్లో ఇద్దరు వంతున విధులు నిర్వహిస్తున్నారు. రెండు వాహనాలకు వచ్చేసరికి పది మంది సిబ్బంది ఉండాలి. అంటే నాలుగు రోజులకు ఒకసారి ఆఫ్ ఇచ్చినప్పుడు అదనంగా ఉండే ఇద్దరు సిబ్బంది విధుల్లో ఉంటారు. ప్రస్తుతం రెండు వాహనాలకు 8 మంది సిబ్బందితోనే కాలం వెళ్లబుచ్చుతున్నారు. దానివల్ల ఆఫ్‌లు లేకుండా పోతున్నాయి. సెలవులు ఇవ్వడం లేదు. సిబ్బంది నిత్యం విధుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తీరిక లేకుండా సిబ్బంది విధులు నిర్వహించాల్సి వస్తోంది..

అమలాపురం, రాజమండ్రి నుంచి కాకినాడ రిఫర్‌లు అధికం

ప్రతి మండలంలోనూ 108 వాహనాలు అందుబాటులో ఉండాలి. అత్యవసర సమయాల్లో సేవలందించాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజమహేంద్రవరం అమలాపురం వంటి జిల్లా కేంద్రాల నుంచి ప్రతిరోజు 5 లేక 6 వాహనాలు కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. ఏరియా ఆస్పత్రి నుంచి రిఫర్ చేసే కేసులకు ఆసుపత్రి సొంత వాహనాలు వినియోగించుకోవాలి. సొంత వాహనాలు లేకపోవడంతో 108లో కాకినాడ పంపుతున్నారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ఆస్పత్రులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రతిరోజు ఒక్కో ఆస్పత్రి నుంచి కనిషంగా నాలుగు కేసులను కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. ఇలా 108 వాహనాలు ఇప్పుడు రిఫర్ కోసమే ఉప యోగపడుతున్నాయి. ఫలితంగా అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి వాహనం వచ్చేసరికి బాధితులు వేరేలా ఆస్పత్రులకు చేరుకుంటున్నారు.

సకాలంలో అందని వేతనాలు

గతంలో 108 సిబ్బందికి అత్యవసర విభాగాలుగా గుర్తించేవారు. క్రమం తప్పక వేతనాలు మంజూరు చేసేవారు. ప్రతినెల సిబ్బందికి వేతనం సక్రమంగా ఇవ్వడం లేదు. ప్రభుత్వమే నిధులు సమకూర్చకపోవడంతో జీతాలు పడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి 108లో పనిచేసే సిబ్బందికి జూనియర్‌కు రూ.18 వేలు, సీనియర్‌కు రూ.28 వేల వరకు వేతనం ఇస్తున్నారు. అదికూడా రెండు లేక మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వకపోవడం వల్లే సక్రమంగా వేతనాలు ఇవ్వలేకపోతోంది. దీనిపైనా సిబ్బంది ఒత్తిడి చేయలేని పరిస్థితిలో ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లాలో 108 సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు విడుదల చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తిస్తామంటూ గతంలో నాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలి. వాహనాలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహించి కండిషన్లో ఉండేట్లుగా చర్యలు చేపట్టాలి. కార్మిక చట్టాలకు అనుగుణంగా 8 గంటల పని విధానం అమలు చేయాలి

- ఎన్.బలరాం, 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు.

సమిష్టి కృషితో డ్రగ్స్ వాడకం నిర్మూలన



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి, కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలను వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టడం కోసం సమిష్టిగా పని చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 3వ జిల్లా స్థాయి జాతీయ ఔషధ డిమాండ్ తగ్గింపు కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. డ్రగ్స్ దుర్వినియోగదారుల సంఖ్యను తగ్గించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా డ్రక్స్ సరఫరాకు చెందిన వివరాలు రాబట్ట గలుగుతామని అన్నారు. డ్రగ్ డిటెక్షన్ సెంటర్, అడిషనల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ , ఇతర శాఖలు సమర్ధవంతంగా పని చేస్తే తప్పకుండా సానుకూల ఫలితాలు వస్తాయన్నారు. రానున్న రెండు నెలల్లో స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీ, వసతి గృహాల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలతో పాటు విస్తత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేసేందుకు ఎస్ఇబి, ఫారెస్ట్, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఇబి అధికారి పి.సోమ శేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి బి.నాగరాజు, ఎన్‌ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ ఎం.రాంబాబు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, డిపిఆర్‌ఒ ఎంఎల్ ఆచార్యులు, డిఇఒ ఎస్.అబ్రహాం, ఆర్‌టిసి డిఎం ఎస్‌కె.షబ్నం, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు పాల్గొన్నారు.

ఫిజిక్స్ టీచర్స్‌తో 'నన్నయ' ఎంఒయు



ఎంఒయు కుదర్చుకుంటున్న విసి, ప్రతినిధులు

ప్రజాశక్తి-రాజానగరం

నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్టమెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ మధ్య సోమవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిసి ఆచార్య కె.పద్మరాజు, రిసోర్స్ పర్సన్ ఆచార్య జి.సహాయ భాస్కరన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్‌కు మూలం ఫిజిక్స్ అన్నారు. ఫిజిక్స్‌లోని మూలాలను అన్వేషిస్తే శాస్త్రవేత్తల కృషి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వాలు కూడా ఆయా విభాగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపించే విధంగా విద్యార్థులకు అవకాశాలను కల్పిస్తోందన్నారు. విద్యార్థులంతా ఫిజిక్స్‌పై పట్టుసాధిస్తే భవిష్యత్‌లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. భారతదేశం విద్యలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి నన్నయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ మధ్య ఎంఒయు కుదుర్చుకున్నామన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఇటీవల ఎంతో పురోగతి సాధించామన్నారెఉ. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల, ఫిజిక్స్ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, ఆచార్య వై.శ్రీనివాసరావు, కె.రమణేశ్వరి, పి.వెంకటేశ్వరరావు, ఎన్.ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు, ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ డిమాండ్ చేసింది. బియ్యం, పప్పులు, నూనెల ధరలు అన్నీ విపరీతంగా పెరిగాయన్నారు. వీటన్నింటి ధరలు దేశవ్యాప్తంగా నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా నిధులు విడుదల చెయ్యాలన్నారు. భారీగా పెరుగుతున్న టమాటా ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి సబ్సిడీపై ఎక్కువ ధరలున్న చోట్ల ప్రజలకు అందించాలన్నారు. ధరలను నియంత్రించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలు శూన్యమని, కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలను కేంద్రం నియంత్రించాలని కోరారు.

చినకొండేపూడిలో గడప గడపకూ..



గడప గడపకు కార్యక్రమంలో ఎంఎల్ఎ రాజా

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడిలో సోమవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సచివాల సిబ్బంది, అధికారులు, నాయకులతో కలిసి ఎంఎల్ఎ జక్కంపూడి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జక్కంపూడి రాజా మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నారన్నారు. చినకొండేపూడిలో గడిచిన నాలుగేళ్లలో రూ.9 కోట్ల 53 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. రూ.కోటీ 67 లక్షలతో నాడు నేడు పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఆధునీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామంలో రూ.కోటీ 17 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ప్రతి ఇంటికీ తాగునీరందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామంలో ఇప్పటికే 611 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించినట్టు చెప్పారు. అర్హులైన మిగతా వారికి కూడా తొందరలోనే ఇళ్ల స్థలాల పట్టాలు అందిస్తామన్నారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి త్వరలోనే పరిష్కార మార్గం చూపుతామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం జగన్మోహన్ రెడ్డి పాలనకు మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు, మండల కో కన్వీనర్ కరుటూరి శ్రీ హరిబాబు, ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు డాక్టర్ బాబు, సీనియర్ నాయకులు మద్దాల కొండలరావు, వైస్ ఎంపిపి సత్యం మదన్ మోహన్ బాబు, అంబటి రాజు, చిడిపి బంగారయ్య, కువైట్ రాజు, చినకొండేపూడి సర్పంచ్ చెరుకూరి పాల్ శ్రీనివాస్, సత్తిపండు రాజు, కుంచే భాస్కర రావు, ద్వారంపూడి రామకృష్ణ, కోళ్ల శ్రీను, ప్రసాద్ రాజు, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మిగతా... ఇద్దరూ ఎవరు సార్.,!!

సేవకు ప్రతిరూపం తోట సుబ్బారావు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తోట సుబ్బారావు నగరానికే గర్వకారణమని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా తోట సుబ్బారావు ప్రమాణ స్వీకారంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు, పంతం కొండలరావు, రోటరీ పూర్వపు గవర్నర్ వి.భాస్కర రామ్, పట్టపగలు వెంకట్రావు, నూనె సాయిబాబా, జిఎస్ఎల్ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు, డాక్టర్ టివి.నారాయణ రావు, డాక్టర్ కంటే వీరన్న చౌదరి పాల్గొన్నారు.

మద్దిపాటిని తొలగించాలని డిమాండ్

ప్రజాశక్తి -గోపాలపురం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకట్రాజును తక్షణం మార్చకుంటే గోపాలపురంలో ఓడిపోవడం ఖాయమని పలువురు టిడిపి నాయకులు హెచ్చరించారు. ఆదివారం రాత్రి గోపాలపురం కెఎస్.రెడ్డి ఫంక్షన్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థిని మార్చాలంటూ అభిప్రాయాలు, సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసినా నాయకులకు సమాచారం ఇవ్వకుండా అభిప్రాయాలను తీసుకోకుండా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్చడం తగదన్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎంతోకాలంగా సుగర్ వ్యాధితో బాధ పడుతూ మంచానికే పరిమితమైన తిరుగుడుమెట్టకు చెందిన దాకే శ్రీనుకు మానవత శాఖ సోమవారం రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ కార్యక్రమంలో మండల మానవత శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు, కార్యదర్శి తిగిరిపల్లి దోసయ్య, ఇసి సభ్యుడు సనపల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

టిడిపి నేత కోడూరి మృతి

ప్రజాశక్తి-బిక్కవోలు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోడూరి శ్రీను సోమవారం గుండెపోటుతో మరణించారు. ఆయన టిడిపి ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పని చేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి సంతాపం తెలిపారు.

దళితుల భూములకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-బిక్కవోలు

40 సంవత్సరాలుగా దళితులకు జీవనోపాధారంగా ఉన్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని జైభీమ్ మాల మహానాడు అధ్యక్షులు తంతటి కిరణ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లా చిన్నారావు డిమాండ్ చేశారు. తహాశీల్దారుకు సోమవారం వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాకిరణ్, చిన్నారావు మాట్లాడుతూ దళితులు ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రాజబాబు, మచ్చ మణికుమార్, నేల వీర్రాజు, దావీదు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధురాలికి మానవత చేయూత

ప్రజాశక్తి -దేవరపల్లి

కురుకూరులో పది రోజులుగా ఉంటున్న మతిస్థిమితం లేని వృద్ధురాలిని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బలుసు సత్యనారాయణ జై కిసాన్ వృద్ధాశ్రమం ఆశ్రయం కల్పించారు. ఆమె నిర్వహణకు మానవతా స్వచ్ఛంద సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని అధ్యక్షులు ఈడుపుగంటి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా ఉపాధ్యక్షుడు ఆచంట సుభాష్ చంద్రబోస్, వైస్ చైర్మన్ పప్పు రామారావు పాల్గొన్నారు.

చివటంలో 'వైఎస్ఆర్ కంటి వెలుగు'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వైయస్సార్ కంటి వెలుగులో భాగంగా సోమవారం చివటం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 35 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యులు రాంబాబు తెలిపారు. వీరిలో 25 మందికి కళ్లజోళ్లు అవసరమవుతాయని, మిగిలిన వారికి అవసరమైన మందులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.కృష్ణవేణి, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

పేద పిల్లలకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గోపాలపురం

నిరుపేద పిల్లల చదువుకు అవసరమయ్యే పుస్తకాలను దాతలు అందించడం అభినందనీయమని గోపాలపురం టొబాకో బోర్డ్ వేలం నిర్వహణ అధికారి అమాల్ శామ్ అన్నారు. సోమవారం వేలచింతలగూడెం ఆర్‌సిఎం చర్చ్ వద్ద చర్చ్ ఫాదర్ రెవరెండ్ కాటం బల్తాజర్ సౌజన్యంతో పలు గ్రామాలకు చెందిన 200 మంది పేద పిల్లలకు రూ.30 వేల విలువైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా శామ్ మాట్లాడుతూ నిరుపేద పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదన్నారు. మేధావులుగా, గొప్ప శాస్త్రవేత్తలుగా మంచి గుర్తింపు వచ్చేది కేవలం చదువుతోనే అన్నారు. మానవత్వం కలిగి ఉన్నవారు సహాయం చేస్తే పేదలంటూ ఎవరూ ఉండరని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ స్టెల్లా, కౌలూరి రత్న రాజు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాల బిల్లులు అప్లోడ్ చేయాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు పూర్తి చెయ్యడం సమాంతరంగా పనులు చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఆయా పనులకు చెందిన బిల్లులు అప్లోడ్ చెయ్యాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులు, అప్పగింతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యి ముగింపు దశకు చేరుకున్న వాటికి చెందిన తుది మెరుగులు దిద్దే పనిలో మరింత నిబద్ధత చూపాల్సి ఉంటుందన్నారు. భవనాల నిర్మాణం పూర్తయినా కిటికీలు, తలుపులు, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు పూర్తి కాకపోవడం వల్ల వాటిని అంద చేయ్యక పోవడంపై వ్యక్తిగత బాధ్యత తీసుకుని అందచేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ ఎస్ఇ ఎబివి.ప్రసాద్, డ్వామా పీడీ జిఎస్.రామ్‌గోపాల్ పాల్గొన్నారు.

పలుచోట్ల జగనన్న సురక్ష సభలు

ప్రజాశక్తి -దేవరపల్లి, నిడదవోలు

దేవరపల్లి మండలం ధుమంతునిగూడెం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ మరిన్ని సేవలు అందించేందుకు జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెవికె దుర్గారావు, ఎఎంసి చైర్మన్ గన్నమని జనార్ధనరావు, వైసిపి మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, తహశీల్దారు రామకృష్ణ, ఎంపిడిఒ కృష్ణంరాజు, జెడ్‌పిటిసి పొట్టి స్వర్ణలత పాల్గొన్నారు. నిడదవోలు మున్సిపల్ పరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన ప్రారంభించారు. వైస్ ఛైర్‌పర్సన్స్ వై.బాలరాజు, గంగుల వెంకటలక్ష్మి, అనిల్ కుమార్, అహ్మదున్నీసా బేగం, కమిషనర్ కెవి.పద్మావతి పాల్గొన్నారు.

పీజీ సెట్‌లో విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, గోపాలపురం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు 20 మంది పీజీ సెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఉన్నత విద్యలోనికి ప్రవేశాలు పొందిన విద్యార్థినులను, వారిని తీర్చిదిద్దిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి అభినందించారు. గోపాలపురంలోని కొండవీటి డిగ్రీ కళాశాల విద్యార్థులు పీజీ సెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కెఎస్.డిఆశీర్వాదం తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆశీర్వాదం, ప్రిన్సిపల్ సంపత్ కుమార్ అభినందనలు తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకట్రావు

ప్రజాశక్తి -దేవరపల్లి

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సిఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలన్నీ సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా పని చేశామన్నారు. ఇప్పటివరకు నియోజవర్గంలో సుమారు 82 సచివాలయాలను సందర్శించి ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరించామన్నారు. జగన్ ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను మరియు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు చేరువుగా సేవలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుప్పాల దుర్గారావు, ఎఎంసి చైర్మన్ గన్నమని జనార్దన్ రావు, మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, సర్పంచ్ కడిమి వీర కుమారి, నరహరిశెట్టి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం సంజీవయ్య నగర్‌లో టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పార్టీ మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ కోసం విరాళం

ప్రజాశక్తి -దేవరపల్లి

మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు దేవరపల్లి గ్రామస్తులు గట్టు సుబ్బలక్ష్మి జ్ఞాపకార్థం రూ.65000 విలువైన ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు. గట్టు సత్యనారాయణ మూర్తి, రమా సావిత్రి దంపతుల కుమార్తె లక్ష్మీ అనూష ఈ సాయం అందించారు. ఆచంట సుభాష్ చంద్రబోస్, గట్టు రమేష్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి-కడియం

మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. మండల కేంద్రమైన కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పేరాబత్తుల హరీష్ నాగ దుర్గ, మహేంద్రాడ ప్రజ్ఞాన్ విక్టర్, వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాసరి ప్రణయ్ తేజ టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అత్యధిక మార్కులు సాధించి ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించినట్టు ఎంఇఒ-2 ఏడిద నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులు, సేవలు, వివిధ రకాల సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత చదువులు చదవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కోరారు. విద్యార్థులను ఎంఇఒ వి.లజపతిరాయ్ అభినందించారు.

న్యాయవాదిపై దాడికి నిరసన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎన్‌టిఆర్ జిల్లా అవనిగడ్డకు చెందిన అడ్వకేట్ గొరిపర్తి శ్రీనివాసరావుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైసిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక 3వ పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. లీగల్ సెల్ కార్యదర్శి పివివిఎస్‌బి.రాజు మాట్లాడారు. డివివి.త్రినాథ్, ఎస్ఎం.సాదిక్ హస్సన్, ఎండి హస్సినా బేగం, పి.రామ లింగా రెడ్డి, ప్రవీణ్, కాశీ శ్రీనివాస్, ధర్నాల వెంకటేశ్వరరావు, చింతపర్తి రాంబాబు, రాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి- కోటనందూరు

తుని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రకోనేరు జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి మహిళ దారుణ హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వేటకొండ పంచాయతీ పరిధిలో ఉన్న ఎర్రకోనేరు గ్రామం వద్ద హైవేపై పప్పు సత్యవతి(46) అనే మహిళ చిరు వ్యాపారం సాగిస్తూ జీవనం సాగిస్తోంది. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేశారు. ఇవ్వకపోవడంతో ఆమెపై కత్తులతో దాడి చేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. కొన ఊపిరితో ఉన్న ఆమెను ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించ మార్గ మధ్యలో మతి చెందింది. మహిళను హత్య చేసిన దుండగులు తేటగుంట జాతీ రహదారిపై వెళ్తున్న ఆటోను ఆపి డ్రైవర్‌పై దాడి చేసి ఆ ఆటోలో ఎర్రకోనేరు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. హత్యకు గురైన సత్యవతి కుటుంబ సభ్యులను వైసిపి తుని మండల కన్వీనర్ పోతల రమణ, ఎంపిపి బొప్పన రాము, నాయకులు పోతల లక్ష్మణ్ పరామర్శించారు.

పుష్కరిణిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి- పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాదగయ పుష్కరిణిలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మతుడికి సుమారు 50 ఏళ్ల ఉంటాయన్నారు. శరీరంపై ఎరుపు రంగు చొక్క ఉందన్నారు. మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వివరాలు తెలిస్తే పట్టణ పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కిడ్నాప్ కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

కిడ్నాప్ కేసులో నిందితుని అరెస్టు చేశామని ఎస్ఐ సిహెచ్.రమేష్ తెలిపారు. బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన కుట్టుకుప్పల రాజారావును గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేశాడని రాజారావు భార్య కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ మేరకు పోలీసులు గాలింపు చేపట్టారు. గుంటూరుకు చెందిన గండి కొట్టు బాలకృష్ణను నిందితునిగా గుర్తించి అరెస్టు చేశారు. సోమవారం నిడదవోలు కోర్టులో హాజరుపరిచారు. నిందితునికి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి- ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామం శివారు నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ సోమవారం దాడి చేశాడు. పేకాడ ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2,530 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

దాడి కేసులో 8 మంది అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

దాడి కేసులో ఎనిమిది మందిని రెస్టు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. మండలంలోని భీమోలు గ్రామానికి చెందిన మారెడ్డి బుచ్చిరాజుకు చెందిన భూమిని ఖండవల్లి వెంకటేశ్వరరావు సుమారు 40 ఏళ్లుగా కౌలుకు సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 16న వెంకటేశ్వరరావు పొలంలో ఉండగా అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. ఈ మేరకు బాధితుడు వెంకటేశ్వర రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారం నిందితులను అరెస్టు చేసి కొవ్వూరు కోర్టులో హాజరుపరిచామని ఎస్ఐ తెలిపారు.

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-కాట్రేనికోన

సముద్రంలో బోటు బోల్తా పడటంతో మత్స్యకారుడు గల్లంతయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని బలుసుతిప్ప గ్రామానికి చెందిన కర్రి వెంకటేశ్వర్లు బోటులో ఆరుగురు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లారు. సోమవారం తిరిగి వస్తుండగా గాలి వేయడంతో బోటుబోల్తా పడింది. బోటులో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారు. కాలాడి సత్తిబాబు(46) గల్లంతయ్యాడని సర్పంచ్ మల్లాడి ఏడు కొండలు తెలిపారు. బోట్ తిరగ బడిన ప్రాంతాలకు సమీప బంధువులు బోట్లపై వెళ్లి గాలించినా ఆచూకీ దొరకలేదు. బాధిత కుటుంబాన్ని మత్స్యశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ షేక్ లాల్ మహ్మద్ పరామర్శించారు. బోట్ ఓనర్ కర్రి వెంకటేశ్వర్లుతో మాట్లాడి ప్రమాద విషయాలు అడిగి తెలుసుకున్నారు.

యానాం వార్తలు

యుడిసి ఇన్విజిలేటర్లకు శిక్షణ

పుదుచ్చేరి వ్యాప్తంగా అప్పర్ డివిజన్ క్లర్క్ (యుడిసి) పరీక్షలకు సంబంధించి స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశ మందిరంలో ఇన్విజిలేటర్లకు సోమవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ధనలక్ష్మి'కి సారె సమర్పణ

ఆషాడ మాసం సందర్భంగా స్థానిక గోపాల్ నగర్, రామరాజు గార్డెన్ లో వెంచేసి ఉన్న ధనలక్ష్మి అమ్మవారికి మహిళలు సోమవారంసారె సమర్పించారు. వివిధ రకాల పిండి వంటలు చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత శారదా దేవి ఆలయం నుంచి ర్యాలీగా సారెను తీసుకొచ్చారు.

స్టెనోగ్రాఫర్‌గా ఇందిరకు నియామక పత్రం అందజేత

పుదుచ్చేరి ప్రభుత్వం పర్సనల్ వింగ్ ఏప్రిల్ 30న పుదుచ్చేరి సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన స్టెనోగ్రఫీ గ్రేడ్-2 పరీక్షా ఫలితాల్లో ఫరంపేట గ్రామానికి చెందిన చేటకాల ఇందిరా ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. ఈవరకు స్టెనోగ్రాఫర్ నియామక పత్రాన్ని ముఖ్యమంత్రి రంగస్వామి సోమవారం పుదుచ్చేరిలో అందజేశారు.

'ట్రినిటీ' ఎదుట పవర గ్రామస్తుల ధర్నా

గ్రామంలో మెడికల్ వ్యర్థాల డంపింగ్‌పై ఆగ్రహం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఆసుపత్రిలోని మెడికల్ వ్యర్థాలతో అనారోగ్యాలకు గురవుతున్నామంటూ పవర గ్రామస్తులు సోమవారం ట్రినిటీ ప్రయివేటు ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. ఆసుపత్రి నుంచి మెడికల్ వ్యర్థాలను తరలిస్తున్న రిక్షాను అడ్డుకున్నారు. నివాసాల మధ్య, చెరువు వద్ద మెడికల్ వ్యర్థాలు ఎలా వేస్తారని నిలదీశారు. అనంతరం ఆసుపత్రి గేటు బయట ఆందోళనకు దిగారు. ట్రినిటీ యాజమాన్యానికి పలుమార్లు తెలిపినా పట్టించుకోవట్లేదన్నారు. ఇక్కడ కేన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. ఎటువంటి అనుమతులు పొందారో విచారణ చేయాలని నినదించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత, గ్రామ కార్యదర్శికి ఫోన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేయనున్నట్టు గ్రామస్తులు తెలిపారు.

ఘనంగా వరహాలయ్య పేట మరిడమ్మ జాతర

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతరలో భాగంగా స్థానిక వరహాలయ్య పేట వాసులు అమ్మవారి సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. బండ్ల వేషాలు, గరగల నృత్యాలు, కాళికా నృత్యాలు, పెద్దపులాటలు, జానపద కళారూపాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణల మధ్య ఏర్పాటు చేసిన పురాణ పాత్రల వేషధారణలు, జానపద కళాకారుల ప్రదర్శనలు యాత్రికులను, ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్వాహక కమిటీ సభ్యులు దాసరి సూర్యనారాయణ, బైలపూడి సత్యనారాయణ, బొడ్డు సూర్యప్రకాశరావు, కొల్లి పోతురాజు, కామోజు మహేష్, బైలపూడి ప్రకాష్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

శానిటేషన్‌పై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - కాజులూరు

గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఎంపిడిఒ ఎ.రత్నరాజ్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులతో శానిటేషన్‌పై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్‌కు సంబంధించి గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో పారిశుధ్యంపై సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వాలంటీర్లకు తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాలరావు, శేఖర్‌రెడ్డి సూరిబాబు, సత్యనారాయణ, రాజకుమార్, మహ్మద్ జలాల్, సూర్య ప్రకాష్, ప్రతాప్ కుమార్, శ్రీనివాస్, రాణి పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాజ్యాంగబద్ధంగా లభించిన పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం న్యాయ స్థానాలు నిరంతరం కషి చేస్తున్నాయని న్యాయవాది, డిసిపిసి సభ్యులు కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1998 నుంచి ప్రతి ఏటా జూలై 17న అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. న్యాయవాదులను నియమించు కోలేని వాళ్లకు సాయం చేసేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రాజా, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

'మహాలక్ష్మి'కి శాంకాంబరి అలంకరణ

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి విగ్రహాన్ని శాకాంబరిగా సోమవారం అలంకరించారు. ఆలయ నిర్వాహకులు ఇంద్రగంటి వెంకట గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వివిధ రకాల కాయగూరలు, పుష్పాలతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు.

దాడికి నిరసనగా న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మొవ్వ బార్ అసోసియేషన్ న్యాయవాది జి.శ్రీనివాస రావు జరిగిన దాడికి నిరసనగా ప్రత్తిపాడులో న్యాయవాదులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడారు. ఇటీవల న్యాయవాదులపై దాడులు సర్వసాధారణంగా మారయన్నారు. శ్రీనివాసరావుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్‌రావు, రాయ శ్రీనివాసరావు, శివకుమార్, రామకృష్ణ, ఎ.కుక్కుటేశ్వరరావు, రాజాల చిట్టిబాబు, ఎం.మంజూష తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ అందజేత

కరప : కరప నక్కా సూర్యనారాయణమూర్తి జూనియర్ మహిళా కళాశాల విద్యార్థినిలకు 75 జతల యూనిఫామ్‌లను పూర్వపు విద్యార్థులు అందజేశారు. సోమవారం సర్పంచ్ సాదే ఆశాజ్యోతి చేతుల మీదుగా వీటిని అందించామనిపోలిశెట్టి తాతీలు తెలిపారు. వీటిని 1997- 98 పదో తరగతి సంవత్సరం నక్కా సూర్యనారాయణమూర్తి, జడ్‌పిహెచ్‌ఎస్‌లో చదివిన పూర్వ విద్యార్థులు పోలిశెట్టి బాపనయ్య, దేవు మాణిక్యాలరావు, జెఎ స్వామి సత్తిపండు, రఘుబాబు, మురళి తదితరుల సమకూర్చామనాన్రు. 25 కంప్యూటర్స్‌తో ల్యాబ్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీల మనోహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గడప గడపకూ..'లో సమస్యల పరిష్కారం

తాళ్లరేవు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ తెలిపారు. జి.వేమవరం పంచాయతీ గుమ్మలపేట, రాయ మెరక గ్రామాల్లో ఎంఎల్ఎ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను అందజేశారు. రాయమెరక గ్రామంలో ఎంఎల్ఎకు కోల సంబరం, తప్పెటగుళ్ల నృత్యాలతో స్వాగతం పలికారు. ఎంపిపి రాయుడు సునీత, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, వైసిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు కాదా గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైత్వారీ పట్టాల కోసం ధర్నా

కాకినాడ : రైత్వారీ పట్టాలు పంపిణీ చేయాలని చింతలూరు రైత్వారీ హక్కుల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బుగతా బంగార్రాజు మాట్లాడారు. జమీందారీ, ఇనాం చట్టాలు రద్దయినా నేటికీ చింతలూరు రైతులకు, వ్యవసాయ కూలీలకు పట్టాలు ఇవ్వలేదన్నారు. 1,700 క్లెయిమ్‌లను పరిష్కరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సాగులో ఉన్న రైతుకూలీలకు రైత్వారీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాకుల వీరాంజనేయులు, రైతుకూలీలు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి : సూరిబాబురాజు

పెద్దాపురం : రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు అన్నారు. సోమవారం సూరిబాబు రాజు స్వగృహంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గత టిడిపి హయాంలో జరిగిన రాష్ట్ర అభివృద్ధి, సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేయడమే వైసిపి హయాంలో అభివృద్ధి వెనుకబాటుతనాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ఓట్లుగా మార్చడంలో కృషి చేయాలాన్నరు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు కె.వెంకటశ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, నూనె రామారావు, తూతిక రాజు, తాళాబత్తుల సాయి పాల్గొన్నారు.

'వైసిపి పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం'

కాకినాడరూరల్ : వైసిపి పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి అన్నారు. 50వ డివిజన్‌లో సోమవారం 'వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి' కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తితో కలిసి ఆమె నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కర్రి వెంకటరాజు, పలివెల త్రిమూర్తులు గాయత్రి, సరిదే నాగ హరినాథ్, కటకంశెట్టి ప్రభాకర్, మట్ట సత్యనారాయణ, వాసంశెట్టి వరప్రసాదు, బి.రామ్‌కుమార్, కెవివి.రమణ, దేవి, కె.అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ట్రిబ్యునల్‌లో కేసు పరిష్కారం

పెద్దాపురం : తన కుమారుడు చూడట్లేదంటూ జగ్గంపేటకు చెందిన పళ్ల రామకృష్ణ ఫిర్యాదు మేరకు వృద్ధుల ట్రిబ్యునల్ స్పందించింది. కేసును పరిష్కరించింది. సోమవారం ఆర్‌డిఒ జె.సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వద్ధుల ట్రిబ్యునల్‌లో ఈ కేసుకు సంబంధించి బాధితుని కుమారునికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పించనుపై తహాశీల్దార్‌తో మాట్లారు. పింఛను వచ్చేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ప్రతి నెలా తండ్రికి రూ.500 ఇచ్చేలా అంగీకారం కుదిర్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలింగ్ అధికారి భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

IN THE COURT OF THE
5th ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1013 of 2022

Between :
CANARA BANK,
Nagamallithota, Kakinada
rep. by its Authorized Attorney
...Plaintiff
and
REDDY RAMA SURYACHANDRA
...Defendant

To,
Reddy Rama Suryachandra,
S/o. Venkata Subba Rao,
Aged 30 Years, D.No. 32-2-5B,
Jonnavari Street, Cinema Street,
Kakinada.

In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **14-08-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L
ADVOCATES
KAKINADA. Cell: 9866191397

In The Court Of The 7th Additional Junior Cuivil Judge :: Kakinada
O.S.No. 465/2022

Between:
Naraharisetty Sri Venkata Siva Krishna Nagendra Babu ***...Plaintiff***
AND
1) Paka Harshil
2) Paka Jasmitha ***...Defendants***

TO:
1) Paka Harshil, S/o. Paka Dorababu Late, Flat No.101, Padmavathi Residency, Opp. Akhil Junior College, Near Mother Teresa Statue, Santhinagar, Kakinada.
2) Paka Jasmitha, S/o. Paka Dorababu Late, Flat No.101, Padmavathi Residency, Opp. Akhil Junior College, Near Mother Teresa Statue, Santhinagar, Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.16-08-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

CHEKKA N.V.S.SRINIVAS
SHAIK PREM NAZIR
Advocates, D.No.2-36-13/2
Dantuluri Street, Perraju Pet,
Kakinada. Cell: 80963 01826

పాస్‌పోర్టు పోయినది

మల్లిపూడి వెంకటలక్ష్మి అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.15-09-2014 న **VS 1067941399314 అప్లికేషన్‌కు గాను పాస్‌పోర్టు** మంజూరు చేసియున్నారు. సదరు పాస్‌పోర్టు **ది.07-07-2023వ** తేదీన నేను తోగమ్మి నా ఇంటి వద్ద నుండి సెంటర్లో గల జిరాక్సు షాపుకు జిరాక్సు నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. పైన తెలిపిన పాస్‌పోర్టు ఎవకిరైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియ పర్చవలసిందిగా కోరుచున్నాను.

మల్లిపూడి వెంకటలక్ష్మి
భర్త: (లేటు) వీర్రాజు, డో.నెం.2-126/1,
ఇందిరా గాంధీ వీధి, తోగమ్మి,
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
సెల్: 88851 53349

ప్రకటన
మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పిఠాపురం
ఒ.ఎస్. 13/2022

బిట్వీన్:
రేలంగి సూర్యావతి మరియు వగైరా ***-వాదులు***
మరియు
రేలంగి కొండబాబు మరియు వగైరా ***-ప్రతివాదులు***

5వ ప్రతివాది:
ముమ్మిడి సోమరాజు, S/o. లేటు గణపతి, వయస్సు 20 సం॥రంలు, వ్యవసాయం, హిందూ, డో.నెం. 2-247 రు, రామాలయం వీధి, గొంచాల గ్రామం, సామర్లకోట మండలం.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం 5వ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను మీకు సమన్లు సర్వ్ కాకపోవటం వల్ల శ్రీ కోర్టు వారు **ది. 03-08-2023 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలయును. అట్లు కాని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

//కోర్టు వారి అనుమతితో//

రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి
అడ్వకేట్సు, పిఠాపురం
సెల్: 9848562162

ప్రకటన
మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పిఠాపురం
ఐ.ఎ. 1065/2022 ఇన్ ఒ.ఎస్. 13/2022

బిట్వీన్:
రేలంగి సూర్యావతి మరియు వగైరా ***-పిటీషనర్లు/ వాదులు***
మరియు
రేలంగి కొండబాబు మరియు వగైరా ***-రెస్పాండెంట్స్/ప్రతివాదులు***

5వ రెస్పాండెంట్:
ముమ్మిడి సోమరాజు, S/o. లేటు గణపతి, వయస్సు 20 సం॥రంలు, వ్యవసాయం, హిందూ, డో.నెం. 2-247 రు, రామాలయం వీధి, గొంచాల గ్రామం, సామర్లకోట మండలం.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీకు నోటీసు సర్వ్ కాకపోవటం వల్ల శ్రీ కోర్టు వారు **ది. 03-08-2023 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలయును. అట్లు కాని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచటమైనది.

//కోర్టు వారి అనుమతితో//

రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి
అడ్వకేట్సు, పిఠాపురం
సెల్: 9848562162

పాస్‌పోర్టు పోయినది

పిఠాపురం మండలం, కోలంక కు చెందిన దేశెట్టి దుర్గాప్రసాద్, తండ్రి: దొంగబాబు గారికి చెందిన పాస్‌పోర్టు నెం. **T8577253** విశాఖపట్టణం పాస్‌పోర్టు అధికారులచే 2019వ సంవత్సరంలో పాస్‌పోర్టు మంజూరు చేయబడినది. కోలంకలో మా ఇంటి నుండి పిఠాపురం పోలీస్ స్టేషన్ ఏరియాలో సదరు పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

దేశెట్టి దుర్గాప్రసాద్
తండ్రి: దొంగబాబు, డోర్ నెం. 4-142
కోలంక, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9154590806

ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామ కాపురస్తులు **పాలిపల్లి రాజు గారు** ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నాకు తాపేశ్వరం గ్రామ కాపురస్తులు పాలిపల్లి రాజు గారు వగైరాలు నా పేరున ది. 22-01-2022వ తేదీన స్థిరాస్తిని రిజిష్టరు **దాన దస్తావేజు నెం. 201/2022 రు** రీత్యా పొందియున్నాను. సదరు ఆస్తిని మా తల్లిదండ్రులు గారు స్వార్జితంగా పొలమంచి సత్యనారాయణ గారి ద్వారా మా తండ్రి గారు అయిన యలమంచిలి అప్పారావు ది. 08-04-1983వ తేదీన మండపేట పట్టణంలో గల సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 606/1983 గా రిజిష్టరు కాబడిన దాన దస్తావేజుగా పొందియున్నారు. సదరు ది. 08-04-1983వ తేదీన **దస్తావేజు నెం. 606/1983** గా రిజిస్టరు కాబడిన దాన దస్తావేజును 17-05-2023వ తేదీన మండపేట పట్ణంలో గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నేను పోగొట్టుకోవడమైనది.

కావున యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, సదరు పై తేదీన గల ఒరిజినల్ దాన దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు తెలియజేయుదురని ఇందుమూలముగా యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు: పాలిపల్లి రాజు
సెల్: 97048 25995

మహారాజశ్రీ అమలాపురం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 17/2023
ఓ.ఎస్.నెం. 340/2019

బిట్వీన్:
వెపుగంటి రాజయ్య, తండ్రి: (లేటు) గంగరాజు, వయస్సు 55 సం॥లు, హిందువు, వ్యవసాయం, డో.నెం. 11-367, బాపూజీ విద్యా నగర్ కాలనీ, కొంకాపల్లి గ్రామం, అమలాపురం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
...పిటీషనరు /వాది
అండ్
దర్మ మహేంద్రవర్మ, తండ్రి: (లేటు) సత్యం, వయస్సు 40 సం॥లు, హిందువు, వ్యవసాయం, డో.నెం. 3-71, భట్లపాలెం, ఇందుపల్లి గ్రామం, అమలాపురం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
...రెస్పాండెంటు /ప్రతివాది

ప్రతివాది హాజరు నిమిత్తం **ది.26-07-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చవలెను.** కావున ప్రతివాది 1 రెస్పాండెంటు స్వయంగా గాని, వారి తరుపు ప్లీడరు గాని పై తేదీన శ్రీ కోర్టు వారు ఎదుట హాజరు అయ్యి వాది తరుపు వాదనను దాఖలు చేయవలెను. లేని ఎడల మీ పరోక్షమున ఉత్తర్వులు ఇచ్చునని ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

అమలాపురం, **యు.పి.లక్ష్మణరావు**
16-7-23. అడ్వకేట్, అమలాపురం.

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం



దీక్షలో పాల్గొన్న గ్రామ రైతులు

మండలంలోని గోకివాడలో రైతులు చేస్తున్న ఆందోళనకు ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ నరాలశెట్టి రవికృష్ణ, భారత్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపు నారాయణమూర్తి కోరారు. రైతులు చేస్తున్న దీక్ష సోమవారం ఏడో రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరం వద్దకు వచ్చి వారు సంఘీభావాన్ని తెలిపారు. వారు మాట్లాడుతూ పుట్టకుంట కాలువపై అధికారులు తొలగించిన షటర్లు తిరిగి ఏర్పాటు చేయాలని రైతులు దీక్ష చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. క్రాప్ హాలిడే ప్రకటించి ఆందోళన చేస్తున్న వారితో అధికారులు సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ దీక్షల్లో ఎన్.పెద్దిరాజు, బి.సత్యనారాయణ, ఎస్.చంద్రరావు, ఎన్.తాతాజీ, వి.రాజారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.హరనాథ్‌బాబు, మాజీ సర్పంచ్‌లు గరగ సత్యానందం, వెంకట్రావు, వీరబాబు, నాగబాబు, నానాజీ, పవన్ తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ అమలాపురం 2వ అడిషినల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 20/2014

వారి మధ్య:
బడుగు కృష్ణా రావు ***...వాది***
అండ్
బడుగు అర్జున రావు మరియు ఇతరులు ***...ప్రతివాదులు***

ఆర్-5: సరెళ్ల సిద్ధార్థ అంబేద్కర్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 42 సం॥లు, హిందువు, ఉద్యోగి, కడలి గ్రామం, రాజోలు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
ఆర్-6: సరెళ్ల ఆనంద్, తండ్రి: లేటు సత్యనారాయణ, వయస్సు 40 సం॥లు, హిందువు, ప్రైవేట్ ఉద్యోగి, కడలి గ్రామం, రాజోలు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు దావాలో వాది మిమ్ములను 5వ, 6వ ప్రతివాదులుగా చేర్చుట కొరకు ఐ.ఎ.నెం. 201/2023, ఐ.ఎ.నెం. 202/2023 అను పిటీషన్సు వేసియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ అమలు కానందున, కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన చేయుచున్నాము. పై నెంబరు పిటీషన్సు పై కోర్టులో ది.24-07-2023వ తేదీకి విచారణకు ఉన్నది. అందువలన ప్రతివాదులు అయిన 5వ, 6వ నెంబరు గల మీరు **ది.24-07-2023వ తేదీన మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలియపరచుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున ఈ పైన తెలిపిన పిటీషన్సు తీర్మానిచబడును.

పెయ్యల సత్యనారాయణ
అమలాపురం, న్యాయవాది, అమలాపురం.
08-07-23. సెల్: 99514 50225

వేలం ప్రకటన
మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, పిఠాపురం
ఇ.పి. 34/2020 ఇన్ ఒ.ఎస్. 123/2015

బిట్వీన్:
బెజవాడ అప్పయమ్మ, W/o. సుబ్బారావు, హిందూ, వయస్సు 40 సం॥రంలు, డో.నెం. 2-3, ఎ.కె.మల్లవరం, గొల్లప్రోలు మండలం, తూ॥గో॥జిల్లా.
-డి.హెచ్.ఆర్./వాది
మరియు
అరిగెల రాజేశ్వరి, W/o. లచ్చన్నదొర, హిందూ, వయస్సు 50 సం॥రంలు, గృహిణి, డో.నెం. 1-16రు, ఎ.కె.మల్లవరం, గొల్లప్రోలు మండలం, తూ॥గో॥జిల్లా. ***-జె.డి.ఆర్/ప్రతివాది***

జెడిఆర్ అయిన అరిగెల రాజేశ్వరి, W/o. లచ్చన్నదొర గారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు ఆస్తిని పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 04-08-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లు** లగాయితు వేలం వేయుదురు. కావున సదరు వేలంలో ఎవరైనా పాల్గొని శ్రీ కోర్టు వారి షరతుల ప్రకారం వేలం పాడుకోవచ్చును.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం సబ్‌డివిజన్, పిఠాపురం సబ్ రిజిస్ట్రారు, గొల్లప్రోలు మండలం, ఎ.కె.మల్లవరం గ్రామం తాలూకు స.నెం. 522/6 లో య. 2.06ట్లుకు హద్దులు.
తూర్పు: 10వ నెంబరు కాలువ. **దక్షిణం:** తటవర్తి చక్రరావు మరియు అమ్మాజీల యొక్క భూమి. **పడమర:** పంట కాలువ. **ఉత్తరం:** పోసిన సూర్యారావు భూమి.

పై సరిహద్దుల మధ్య భూమి సమస్త ఈజుమెంటు హక్కులతో, మామూలు మార్గములు, నీటి మార్గములతో సహా.

డి.హెచ్.ఆర్. విలువ: రూ. 15,00,000/- (ఎకరం ఒక్కంటికి)
అమీనా విలువ: రూ. 20,00,000/- (ఎకరం ఒక్కంటికి)
మార్కెట్ విలువ: రూ. 15,00,000/- (ఎకరం ఒక్కంటికి)
జె.డి.ఆర్ విలువ: నిల్

//కోర్టు వారి అనుమతితో//

రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి
అడ్వకేట్సు, పిఠాపురం
సెల్: 9848562162

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఐ.ఎ.నెం.308/2023
ఇన్
ఎ.యస్.నెం.48/2009

బిట్వీన్:
పోతుమూడి కృష్ణమూర్తి వగైరాలు ***...పిటీషనర్లు /అప్పీలెంట్లు***
మరియు
గంటి ఈశ్వర వరప్రసాద్ (డైడ్) వగైరాలు ***...రెస్పాండెంట్లు***

టు: రెస్పాండెంట్లు:
ఆర్-4: గంటి లక్ష్మి, భర్త: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-5: గంటి కైలాష్; తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-6: కాశీ అనంతలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-7: పులిదిండి ప్రమీల, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-8: బూలా వరలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్లు 4 టు 8 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటీషను వాయిదా **ది.31-07-2023వ తేదీన అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.** లేనిచో పిటీషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం.
సెల్: 98491 42007

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఐ.ఎ.నెం.307/2023
ఇన్
ఎ.యస్.నెం.48/2009

బిట్వీన్:
పోతుమూడి కృష్ణమూర్తి వగైరాలు ***...పిటీషనర్లు /అప్పీలెంట్లు***
మరియు
గంటి ఈశ్వర వరప్రసాద్ (డైడ్) వగైరాలు ***...రెస్పాండెంట్లు***

టు: రెస్పాండెంట్లు:
ఆర్-4: గంటి లక్ష్మి, భర్త: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-5: గంటి కైలాష్; తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-6: కాశీ అనంతలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-7: పులిదిండి ప్రమీల, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-8: బూలా వరలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్లు 4 టు 8 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటీషను వాయిదా **ది.31-07-2023వ తేదీన అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.** లేనిచో పిటీషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం.
సెల్: 98491 42007

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఐ.ఎ.నెం.306/2023
ఇన్
ఎ.యస్.నెం.68/2007

బిట్వీన్:
పోతుమూడి నెహ్రు ***...పిటీషనరు /అప్పీలెంటు***
మరియు
గంటి నాగరత్నం (డైడ్) వగైరాలు ***...రెస్పాండెంట్లు***

టు: రెస్పాండెంట్లు:
ఆర్-14: గంటి లక్ష్మి, భర్త: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-15: గంటి కైలాష్; తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-16: కాశీ అనంతలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-17: పులిదిండి ప్రమీల, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-18: బూలా వరలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్లు 14 టు 18 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటీషను వాయిదా **ది.31-07-2023వ తేదీన అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.** లేనిచో పిటీషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం.
సెల్: 98491 42007

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
ఐ.ఎ.నెం.305/2023
ఇన్
ఎ.యస్.నెం.68/2007

బిట్వీన్:
పోతుమూడి నెహ్రు ***...పిటీషనరు /అప్పీలెంటు***
మరియు
గంటి నాగరత్నం (డైడ్) వగైరాలు ***...రెస్పాండెంట్లు***

టు: రెస్పాండెంట్లు:
ఆర్-14: గంటి లక్ష్మి, భర్త: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-15: గంటి కైలాష్; తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-16: కాశీ అనంతలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-17: పులిదిండి ప్రమీల, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.
ఆర్-18: బూలా వరలక్ష్మి, తండ్రి: ఈశ్వర వరప్రసాద్, శ్రీనగర్ కాలనీ (నల్లావారి పేట), పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం.

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంట్లు 14 టు 18 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు వాటిని తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. సదరు పిటీషను వాయిదా **ది.31-07-2023వ తేదీన అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.** లేనిచో పిటీషను పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం.
సెల్: 98491 42007